సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గౌలిపురా: అలియాబాద్‌కు చెందిన రాములు ముకుందకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.23 వేల ఆర్థిక సాయం మంజూరయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చార్మినార్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి వెంకటేష్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి చేతులు మీదుగా మంగళవారం బేగంపేట్‌లోని ప్రజాభవన్‌లోని ఆయన కార్యాలయంలో బాధితునికి అందజేశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ రూ.లక్ష వరకు ఖర్చు చేసిన రాములు ముకుందకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేసిన ఆర్థిక సహాయం ఆయన కుటుంబానికి కొంత ఊరటనిచ్చిందని వెంకటేశ్ అన్నారు.

రేపు రహీంపురా ప్లే గ్రౌండ్‌లో రావణ దహనం

జియాగూడ: రహీంపురా ప్లే గ్రౌండ్‌లో అక్టోబర్ 2న విజయదశమిని పురస్కరించుకొని రావణ దహనం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆర్గనైజర్ మంగళ్‌హాట్ కార్పొరేటర్ శశికళ, బీజేపీ గోషామహల్ నియోజకవర్గం కన్వీనర్, కార్యక్రమం అధ్యక్షుడు ఎం.కృష్ణ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గోపీశెట్టి ప్రమోద కుమార్ తెలిపారు. మంగళవారం రహీంపురా ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, శశికళ కృష్ణ, లాల్‌సింగ్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పి.రవీందర్ సింగ్, గొడిశాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



బహదూర్‌పురా: నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను మంగళవారం జీహెచ్ఎంసీ ఫలక్‌నుమా సర్కిల్-10 టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. రామ్నాస్పురా డివిజన్‌లోని కమేళా సమీపంలో కొందరు నాలాపై అక్రమ నిర్మాణాలు చేపట్టి దుకాణాలు నడుపుతున్నారు. దీంతో వర్షపు నీరు సజావుగా ముందుకు సాగడంలేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. స్పందించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. అయినా వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఫలక్‌నుమా టౌన్ ప్లానింగ్ అధికారులు సుశ్మిత, నరేశ్, అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది స్థానిక పోలీసుల సహకారంతో మంగళవారం మధ్యాహ్నం ఆక్రమణలను కూల్చివేశారు.

15న క్లాస్-4 ఉద్యోగుల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం

నాంపల్లి: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం అక్టోబరు 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాజెక్టు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నగర శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు గద్దం జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు థామస్ ఉద్యోగ విరమణ చెందినట్లు వివరించారు. ఖాళీఅయిన ఈ స్థానాల్లో కొత్తవారిని ఎన్నుకోవడం జరుగుతుందని, అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘాన్ని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి త్వరలో జిల్లాల పర్యటన చేయడం జరుగుతుందని తెలిపారు.



అంబికానగర్‌లో..



సుల్తాన్‌షాహీ జగదాంబ



మహిషాసుర మర్దినిగా తుల్జాభవాని



దుర్గా దేవీగా మహంకాళేశ్వరి అమ్మవారు



గుడిమల్కాపూర్‌లో..



సీతారాంబాగ్‌లో..
ఠాకూర్ గోపాల్ సింగ్ తదితరులు



హోమంలో జనతా సేవక్ సంఘం ప్రతినిధులు



సంజయనగర్ నల్లపోచమ్మ ఆలయంలో..

దుర్గాదేవి నమోస్తుతే!

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, చండీహోమం, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న నాంపల్లి కోర్టు న్యాయమూర్తి అరుణ కుమారిని సన్మానిస్తున్న చైర్మన్ మహేష్ గౌడ్



భానోదయ సంఘంలో..



చండీ హోమంలో కట్ట నాగేందర్ తదితరులు



పూజల్లో కాంగ్రెస్ నాయకులు రాజేష్‌కుమార్, కన్నయ్యలాల్



పూజల్లో బెంగాలీ యంగ్ స్టార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ అడక్



చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న గాజుల అంజయ్య



గోల్కొండ కోటలో పూజల్లో హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మాధవిదేవి తదితరులు



చుడిబజార్‌లో..బీఆర్ఎస్ నాయకులు పప్పుమాత్రే, ప్రదీప్‌రాజ్, సంగీత



గౌలిపురా అంబికానగర్‌లో..



గుడిమల్కాపూర్‌లో..జీవన్‌సింగ్



మీరాలంమండిలోనే తయారు చేసిన పట్టు చీరను అప్పగిస్తున్న పోచంపల్లి నేత కళాకారులు



లాల్‌దర్వాజా అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ ఎమ్మెల్యే సతీమణి కవితారెడ్డి



కందికల్ గేట్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



పూజల్లో దేవర వంశీ తదితరులు

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

సుల్తాన్‌బజార్: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం గోషామహల్ నియోజకవర్గం మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్‌యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఆయనకు విన్నవించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ...గోషామహల్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు భవనాలు నిర్మించుకుంటున్న ప్రజలను డబ్బుల కోసం బెదిరిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గన్‌ఫౌండ్రీ డివిజన్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గోతులమయంగా మారాయని స్థానిక ఎమ్మెల్యే కాని, కార్పొరేటర్లు కానీ పట్టించుకునే పాపనపోవడం లేదన్నారు. ఇప్పటికైనా గోషామహల్‌లో ప్రజాప్రతినిధులు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన శ్రీకాంత్ యాదవ్ తదితరులు

పనిచేస్తున్న ఇంటికే కన్నం

మహిళా అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం



జియాగూడ: ఇంట్లో పనిచేసే మహిళ దొంగతనానికి పాల్పడిన ఘటన గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్ఓ శ్రీనివాసులు, డీఐ డి.వెంకట్‌రెడ్డి వివరాల ప్రకారం.. ధూల్‌పేట పురానాపూల్ ప్రాంతంలో ఉంటున్న నందిని కాంబ్లే(27), బేగంబజార్‌కు చెందిన గుర్మీత్ సింగ్ వద్ద పనిచేస్తుంది. సోమవారం గుర్మీత్ సింగ్ తన ఇంట్లో బంగారు ఆభరణాలు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా నందిని కాంబ్లే దొంగతానికి పాల్పడినట్లు గుర్తించి ఆమెను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి సుమారు రూ.8.75 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బూటకపు ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలి

సుల్తాన్‌బజార్: నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కదారి సత్యనారాయణరెడ్డి, కథా రాంచంద్రారెడ్డి నక్సల్స్ మరణించినట్లుగా చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ప్రకటించిందని ఇది కచ్చితంగా భూటకపు ఎన్‌కౌంటర్ అని పౌర హక్కుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గడ్డం లక్ష్మణ్, నారాయణరావు, మృతుడు రాంచంద్రారెడ్డి సహచరి మాలతి ఆరోపించారు. మంగళవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మృతిచెందిన వారు సెప్టెంబర్ 10వ తేదీ వరకు సురక్షితంగా ఉన్నారని తమకు సమాచారం ఉందన్నారు.

సెప్టెంబర్ 11న అరెస్టు చేసి 10 రోజుల పాటు రహస్య సమాచారం కోసం వారిని చిత్రహింసలు పెట్టి 22న అబుజ్‌మడ్ ముస్పర్తి అడవుల్లో ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపిందని అక్కడి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ భూటకు ఎన్‌కౌంటర్‌ను నిజం చేసేందుకు సెప్టెంబర్ 21 నుంచి భారీ ఆపరేషన్ ప్రారంభించబడిందని వారి ప్రకటనలో తెలియజేస్తున్నారన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేత న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బల్ల రవీందర్, వెంకటయ్య, రాజు, జెల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

గోల్కొండ: పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని టోలిచౌకీ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మంగళవారం గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులుతో కలిసి పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సైతం ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. గోల్కొండ కోటలో జరిగే దసరా వేడుకలు, రావణ దహన కార్యక్రమాన్ని చూడడానికి పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు. ఈ వేడుకలను సైతం విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆబేద్, అక్బర్, నర్సింహులు, మిర్జా ఎక్బాల్ అహ్మద్ తదితరులున్నారు.



పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో ఏసీపీ సయ్యద్ ఫయాజ్

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



గన్‌ఫౌండ్రీ: దుర్గాదేవి మాత పురాణ గాధను చెన్నైకు చెందిన కళాకారులు కూచిపూడి శైలీలో నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత నృత్యోత్సవాలు-బతుకమ్మ సంబరాల్లో భాగంగా మంగళవారం రవీంద్రభారతిలో నాట్య గురువు వేంపటి ప్రియాంక శిష్యబృందం నవదుర్గ నృత్య నాటకాన్ని ప్రదర్శించారు. మహిషాసురుడు కఠోర తపస్సు చేసి మరణం లేని వరం బ్రహ్మనుంచి పొందడం, ముల్లోకాలను తన అహంకారంతో అల్లాడించడం, ఆ రాక్షసుడిని అమ్మవారు సంహరించడం వంటి సన్నివేశాలు ఆద్యాంతం ఆసక్తికరంగా సాగాయి. అదేవిధంగా నగరానికి చెందిన సురంపుడి శ్రీమణి శిష్యబృందం ప్రదర్శించిన అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలు భక్తి సంగీతంలో ముంచెత్తారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, ఆర్.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకలను చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మంగళవారం వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటాపాటలతో సందడి చేశారు. – చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



స్విట్జర్లాండ్‌లో బతుకమ్మ వేడుకలు



మిధానిలో..మహిళా ఉద్యోగులు



అబిడ్స్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో.. 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్



చందన్వాడిలో బీఆర్ఎస్ నాయకుడు సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..





జమ్మిచెట్టు దుర్గామాత సన్నిధిలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలకు స్వాగతం పలుకుతున్న ఉదయ్‌కుమార్, ఇంద్రసేనా రెడ్డి



గోల్కొండలో బతుకమ్మలు ఆడుతున్న మహిళలు



కింగ్‌కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో..



రాందేవ్‌గూడలో...



శివబాగ్‌లో..



మహేష్‌నగర్ కాలనీలో..